క్లుప్తంగా

గ్రామకంఠాలకు పూర్తిస్థాయి హక్కు


ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పలాస: గ్రామ కంఠాలకు కూడా ఇక పూర్తి స్థాయి హక్కు లభిస్తోందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గ్రామాల్లో ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా గురుదాసుపురం సచివాలయం పరిధిలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో ఐ.వి.రమణ, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, డీడీవో పి.ఫాల్గుణరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ పుచ్చ సునీత, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమం వర్తింపు


సీతారాంపల్లిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు

టెక్కలి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని టెక్కలి మండలం పాతనౌపడ, పెద్దరోకళ్లపల్లి సర్పంచ్‌లు దల్లి సంధ్యారాణి, రామపాత్రుని అనూషారెడ్డి అన్నారు. పెద్దరోకళ్లపల్లి, సీతారాంపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకురాలు డాక్టర్ దువ్వాడ హైందవి ఆధ్వర్యంలో నాయకులంతా ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అప్పలరెడ్డి, నాయకులు మోహన్, ఆర్.మురళీరెడ్డి, అప్పచ్చిరెడ్డి, బి.నాగేశ్వరరావు, పి.రాకేష్, బి.ఉదయ్, ఎ.రాహుల్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ డీఈఈగా సునీల్



కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ఇంజినీరింగ్ సెక్షన్ పరిధి డిప్యూటీ ఇంజినీర్‌గా జి.సునీల్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. యలమంచిలి మున్సిపాలిటీలో ఏఈఈగా పనిచేస్తూ గ్రేటర్ విశాఖపట్నానికి బదిలీ అయ్యారు. అక్కడి నుంచి పదోన్నతిపై పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ డీఈఈగా చేరారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన బళ్ల హరి పదోన్నతిపై శ్రీకాకుళం నగరపాలక సంస్థకు టిడ్కో సెక్టారుకు బదిలీపై వెళ్లారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం


సాయాన్ని అందజేస్తున్న సంఘం సభ్యులు

టెక్కలి: టెక్కలి ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన ఈదు చిన్నంనాయుడు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో అతని వైద్యం కోసం స్థానిక అభయం యువజన సేవా సంఘం సభ్యులు అండగా నిలిచారు. 25 వేల రూపాయలను సేకరించి బాధితుడి కుమార్తెకు శుక్రవారం అందజేశారు. ఆర్థిక సాయం చేసిన వారిలో వైద్యులు లింగాల రమేష్ రూ. పది వేలు, శంభాన శ్రీనివాస్ రూ. నాలుగు వేలు చేయగా.. మిగిలిన మొత్తాన్ని అభయం యువజన సేవా సంఘం సభ్యులు సమకూర్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్, సభ్యులు ఎల్.కామేశ్వరరావు, ఎస్.సింహాచలం, ఎ.వీరభద్రం, పి.రమేష్, బి.నాగరాజు, ఎస్.జీవనరావు ఉన్నారు.

మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు మృతి


అల్ల నీలాద్రి (ఫైల్)

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు అల్ల నీలాద్రి (58) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. చినకొత్తూరు గ్రామానికి చెందిన నీలాద్రి పలు పదవులతో గ్రామానికి, సొసైటీకి సేవలు అందించారు. ఈయనకు భార్య గున్నమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. నీలాద్రి మృతి పట్ల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు, తదితరులు సంతాపం తెలియజేశారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

కంచిలి: దాకరాపల్లి గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువతి అదృశ్యమైనట్టు ఫిర్యాదు అందిందని ఎస్సై ఎస్. బాలరాజు శుక్రవారం తెలిపారు. పోటీ పరీక్షల కోసం విశాఖలో కోచింగ్ తీసుకుంటున్న తమ కుమార్తె ఇటీవల దసరా సెలవులకు ఇంటికి వచ్చిందని.. ఈ నెల 19వ తేదీ సాయంత్రం మొక్కలకు నీళ్లు పోయడానికి వెళ్లి తిరిగి రాలేదని యువతి తల్లి ఫిర్యాదులో పేర్కొన్నట్టు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


టెక్కలి: గోపినాథపురంలో సరస్వతి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న విద్యార్థులు


టెక్కలి: సర్వమంగళవీధిలో పురాతనమైన సరస్వతి పార్కు వద్ద సరస్వతి విగ్రహానికి పూజలు చేస్తున్న పిల్లలు


టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద దేవి అవతారాలకు పూజలు చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి తదితరులు


సంతబొమ్మాళి: బోరుభద్రలో కుంకుమ పూజల్లో మహిళలు


ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడులో సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు

తల్లీ నిన్ను దలంచి..

దేవి నవరాత్రుల్లో భాగంగా ఆరో రోజైన శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మూల నక్షత్రం సందర్భంగా అక్షరాభ్యాసాలు భారీగా జరిగాయి. పిల్లలతో సరస్వతీదేవికి పూజలు చేయించారు.


టెక్కలి: భవానీనగర్‌లో సరస్వతీదేవి అవతారంలో మరకత శివదుర్గా అమ్మవారు


ఇచ్ఛాపురం: నీలకంఠేశ్వరాలయంలో శాకాంబరీదేవి అలంకరణలో పార్వతీదేవి


ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేశుపేటలో సరస్వతీదేవిని కొలుస్తున్న విద్యార్థులు


వజ్రపుకొత్తూరు: పూండిలో పూజలు చేస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ శావణి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు


కవిటి:కవిటి బస్టాండ్‌లో సామూహిక కుంకుమార్చనల్లో మహిళలు


వజ్రపుకొత్తూరు రూరల్: సీతాపురంలో పూజలు అందుకుంటున్న చదువులతల్లి

అర్హులందరికీ సంక్షేమం చేరువ


పలాస: మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

పలాస: ప్రతి పేదవాడికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చెప్పారు. పెదంచల పంచాయతీలో స్థానికులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ప్రజలను పీల్చి పిప్పి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే ప్రచారం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటు మనకు కీలకమని, బూత్ కమిటీలు తగిన విధంగా పని


వజ్రపుకొత్తూరు రూరల్: పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టి, నాయకులు ఉంగ సాయి, కొర్ల సంతోష్, దువ్వాడ రవి, ఎం.ఎస్.మూర్తి, తలగాన శ్రీరాములు పాల్గొన్నారు.

కలిసి కట్టుగా పని చేసి జగనన్నను గెలిపించుకుందాం

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజా సంక్షేమం, అభివృద్ధితో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకుందామని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. ఒంకులూరులో శుక్రవారం పార్టీ శ్రేణులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, శక్తి కన్వీనర్లతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమంతో తెలుగుదేశం పార్టీ నాయకులు అవినీతి, అరాచకాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు జగనన్న సంక్షేమ పాలనను ప్రజలకు వివరించాలన్నారు. జగనన్నతోనే ప్రతిఇంటికీ మేలు జరుగుతుందని, ప్రజల జీవిత ప్రమాణాలు మెరుగుపడాలన్న, గ్రామాలు అభివృద్ధి చెందాలన్న మళ్లీ జగన్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తన అధికారంలోనే పరిష్కరించుకుందామన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, నాయకులు జోగి అప్పారావు, కర్రి తిరుపతి, మోహన్ ఉన్నారు.

పేదవాడి సంతోషమే ప్రభుత్వ ధ్యేయం


లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేస్తున్న సాయిరాజ్, విజయ

- ఇచ్ఛాపురం సమన్వయకర్త సాయిరాజ్

కవిటి: పేదల సంతోషమే ప్రభుత్వధ్యేయమని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. నెలవంక పంచాయతీలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయతో కలిసి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత బస్టాండ్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కడియాల ప్రకాష్, దుక్క లోకేశ్వరరెడ్డి, పైల దేవదాస్‌రెడ్డి, వై.నీలయ్య, దువ్వు కృష్ణరెడ్డి, కుమార్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ గౌతమిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు డి.దూదమ్మ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ప్రాణభిక్ష

కాశీబుగ్గ: అత్యవసరంలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసి ఓ యువకుడు ప్రాణదాతగా మిగిలాడు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ఐదో వార్డు తాళ్లభద్ర గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడుకి రక్తం అత్యవసరమైంది. రెండు కిడ్నీలు పాడవ్వడంతో పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో అతను శుక్రవారం డయాలసిస్ చేయించుకోవడానికి వచ్చాడు. అయితే డయాలసిస్‌కు రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న గంగువాడ గ్రామానికి చెందిన పైల దుర్యోధన వెంటనే ఆస్పత్రికి వచ్చి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచాడు.


రక్తదానం చేస్తున్న దుర్యోధన

జగనన్న భూహక్కుతో ప్రయోజనం

కవిటి: ప్రభుత్వం ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన జగనన్న భూహక్కు-భూరక్ష కార్యక్రమంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ పూడి నీలాచలం అన్నారు. కవిటి మేజర్ పంచాయతీ సిబ్బందితో ఈమేరకు కవిటిలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమం చేరువ

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు మున్సిపాలిటి పరిధిలోని అర్హులైన ప్రతిఒక్కరికీ పారదర్శకంగా అందేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబర్‌లో ఆర్పీలతో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై శుక్రవారం సమీక్షించారు. మున్సిపాలిటీ పరిధిలోని స్వయంసహాయక సంఘాలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 26న పట్టణంలో ప్రారంభంకానున్న సామాజిక న్యాయయాత్రలో మహిళల భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బి.ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ కోఆర్డినేటర్ సాలిన డిల్లి, మెప్మా సీఎంఎం జానకీరామ్, సీవోలు బాలరాజు, సంతోష్ ఉన్నారు.


మాట్లాడుతున్న రాజలక్ష్మి

జగనన్న ఆరోగ్య సురక్ష..
ప్రజలకు శ్రీరామ రక్ష

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు శ్రీరామ రక్షగా నిలుస్తోందని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. కార్యక్రమంలో భాగంగా టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలను నిర్వహించగా.. ప్రజలు భారీగా వచ్చి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేశారు. మరికొందరికి మందులు అందజేశారు.


సంతబొమ్మాళి: కొల్లిపాడులో రోగులకు మందులు అందజేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి


మందస: సరియాపల్లిలో చిన్నారికి పౌష్టికాహారం తినిపిస్తున్న ఎంపీపీ దొక్కరి దానయ్య


సోంపేట: పలాసపురంలో స్టాల్ పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ రామారావు


వజ్రపుకొత్తూరు: పల్లివూరులో మందులు అందజేస్తున్న సర్పంచ్ మామిడి భాస్కరరావు


కాశీబుగ్గ: నర్సిపురంలో పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు


నందిగాం: లఖిదాసుపురంలో కంటి పరీక్షలు పరిశీలిస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్


సంతబొమ్మాళి: కొల్లిపాడులో సురక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి


కంచిలి: తలతంపరలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి


టెక్కలి: నరసింగపల్లిలో కిట్లు అందజేస్తున్న సర్పంచ్‌లు జయమోహన్, రాకేష్, నాయకులు


కోటబొమ్మాళి: ఎలమంచిలి వైద్య శిబిరంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, రామ్మోహనరావు దంపతులు

సంక్షిప్తంగా..

రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి


సమావేశంలో ఎమ్మెల్సీ రామారావు తదితరులు

సోంపేట: ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరే పనులు చేపట్టాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని డ్వామా పీడీ చిట్టిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. ఈ ఏడాది కాలువలు, చెరువులు మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 2022-23వ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1319 పనులు చేపట్టడం జరిగిందన్నారు. మండల జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, కంచిలి మాజీ ఎంపీపీ ఇప్పిలి క్రిష్ణారావు, జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజు, ఏపీడీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలకు ప్రాధాన్యం

కవిటి: గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని కవిటి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్ అన్నారు. డిగొనపపుట్టుగ పంచాయతీ వడ్డిజల్లుపుట్టుగలో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ1.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. పార్టీ నేతలు బెందాళం కిరణకుమారి, చందాన పూర్ణచంద్రుడు, పండి దేవేంద్రమూర్తి, యలమంచి నీలయ్య, ఎన్ని అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

సోంపేట: పలాసపురం గ్రామ దేవత భద్రకాళీ అమ్మవారి ఆలయ 12వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హోమం, ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద కార్యక్రమాలు జరిగాయి. పలాసపురం పరిసర గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఉపాధ్యాయుల రిలే దీక్ష

టెక్కలి: ఓపీఎస్ విధానం అమలు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద ఉపాధ్యాయులు రిలే దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.అప్పారావు కోరారు. కార్యక్రమంలో కె.దాలయ్య, జి.గిరిధర్, టి.వైకుంఠరావు, డి.లక్ష్మీనారాయణ, వై.గణపతి, ఎల్.నరేష్ పాల్గొన్నారు.

పోటీ పరీక్షల మెటీరియల్ అందజేత

టెక్కలి రూరల్: దసరా సెలవుల్లో భాగంగా స్థానిక శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు పలు విషయాలపై శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రిటైర్డ్ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే మెటీరియల్‌ను గ్రంథాలయాధికారిణి బి.రూపావతి ద్వారా శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

పలాస: పలాస రెవెన్యూ డివిజన్‌లోని మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు కోరారు. ఈ మేరకు పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు ఎన్.గణపతి, కె.బాలాజీ, హేమసూదన్, భాస్కరరావు పాల్గొన్నారు.

వ్యాపారి మృతిపై దర్యాప్తు చేయాలి

ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన వ్యాపారవేత్త ప్రతి రాజేష్ మృతిపై అనుమానాలున్నాయని, పోలీసులు క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టి న్యాయం చేయాలని మృతుని తల్లి విమలపార్వతి, సోదరుడు నరేష్ కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. గతనెల 29వ తేదీన రాజేష్ తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు చెబుతున్నారని.. అయితే అతని శరీరంపై ఎందుకు గాయాలున్నాయని అనుమానం వ్యక్తం చేశారు.

ఆలయాల్లో పూజలు


సత్యసాయి మందిరంలో హారతులిస్తున్న మహిళలు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని పలాస సత్యసాయి మందిరం, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో దుర్గామాత పూజల్లో భాగంగా శుక్రవారం 108 రకాల మంగళ హారతులను మహిళలు సమర్పించారు. పలాస, కాశీబుగ్గ జంట పట్టణాలకు చెందిన మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

గరడబద్రలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

వజ్రపుకొత్తూరు రూరల్: గరుడబద్ర గ్రామంలో శుక్రవారం సర్పంచ్ గూడ గిరిజ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధులు,కూడళ్లు, రోడ్లపై పేరుకుపోయిన చెత్త చెదారాన్ని యంత్రాల సాయంతో తొలగించారు. పార్టీ నాయకులు గూడ ఈశ్వరరావు, గ్రామ సంఘ అధ్యక్షుడు వై.ధర్మారావు, యువజన సంఘ అధ్యక్షుడు వై.సంతోష్‌కుమార్ ఉన్నారు.